

39.842 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 39.842 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలో 94.125 మీటర్ల నీటిమట్టం నమోదైంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు(10 గ్రాములు) - రూ.61.520
22 క్యారెట్లు ఆర్నమెంటు(గ్రా) -రూ.5,525
3 శాతం జీఎస్టీతో.. - రూ.5,691
నవర(8 గ్రా) - రూ.45,528

గరిష్టం/కనిష్టం
41.8 /31.5

వాతావరణం

శనివారం గాలిలో తేమ 38 శాతం ఉంది. ఆదివారం ఎండ తీవ్రంగా ఉంటుంది. వడ గాడ్పులు వీస్తాయని, ఉక్కపోత ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

96.08 శాతం పింఛన్ల పంపిణీ



ఒంగోలులో గుండె ఆపరేషన్ చేయించుకున్న బాలాజీనగర్‌కు చెందిన పి.బుజ్జమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ హర్షవర్ధన్

నెల్లూరు(పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ జిల్లావ్యాప్తంగా కొనసాగుతోంది. మూడో రోజు శనివారానికి 96.08 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ చేశారు. మొత్తం 3,05,723 మంది లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 2,93,725 మందికి అందజేశారు. వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేస్తున్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

• కలెక్టర్ ఎం.హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై అప్రమత్తంగా ఉంటూ సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. మాతా శిశు మరణాలపై శనివారం కలెక్టర్ తన చాంబర్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది చిన్నారుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమీపంలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన వైద్యసేవలు సకాలంలో అందించాలని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ వెంకటప్రసాద్, డీసీహెచ్ఎస్ రమేష్ నాథ్, ఇమ్యునైజేషన్ అధికారి సెలీనాకుమారి పాల్గొన్నారు.

మలేరియా వ్యాధినిర్ధారణ పరీక్షలు పెంచాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర సీజనల్ వ్యాధుల పరీక్షలతోపాటు మలేరియా వ్యాధినిర్ధారణ పరీక్షలు ఎక్కువగా చేసేలా సంబంధిత మెడికల్ ఆఫీసర్లు చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్ సూచించారు. శనివారం స్థానిక సంతపేటలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జూన్ నెలను మలేరియా మాసోత్సవంగా ప్రకటించిందని, జ్వరంతో వచ్చిన రోగులకు డెంగీ, చికున్‌గున్యా లాంటి పరీక్షలతోపాటు మలేరియా పరీక్షలు కూడా చేయాలని తెలిపారు. మలేరియా నిర్ధారణ అయిన ప్రాంతాల్లో వైద్యసిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ, వైద్యసిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

రైతాంగానికి స్వర్ణయుగం

• అన్నదాతలకు మేలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం
• గతంలో రుణమాఫీ పేరుతో చంద్రబాబు మోసం
• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



రైతులకు సబ్సిడీ నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్ తదితరులు



రైతులకు పంపిణీ చేసేందుకు చెముడుగుంట జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సిద్ధం చేసిన ట్రాక్టర్లు

వెంకటాచలం: రైతులకు అన్నివిధాలుగా అండగా నిలిచి వారి అభ్యున్నతి కోసమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, జగనన్న పాలనలో రైతాంగానికి స్వర్ణయుగమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. 'వైఎస్సార్ యంత్రసేవా పథకం మెగా మేళా-2 కార్యక్రమంలో భాగంగా వెంకటాచలం మండలం చెముడుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో రైతులకు శనివారం రూ.18.85 కోట్ల విలువ చేసే 147 ట్రాక్టర్లు, 2 వరికోత యంత్రాలు, ఇతర పరికరాలను రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్‌లతో కలిసి మంత్రి కాకాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా 'వైఎస్సార్ యంత్రసేవా పథకం' ద్వారా ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు, స్ప్రేయర్లు, డ్రోన్లు, టార్పాలిన్ పట్టలు, ఇతర పరికరాలు క్రమం తప్పకుండా ప్రతి ఏటా పంపిణీ చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేయగా, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లిస్తోందని తెలిపారు. విత్తనం విత్తినప్పటి నుంచి పంట పండే వరకు రైతులకు అవసరమైన అన్ని సేవలు రైతుభరోసా కేంద్రాల ద్వారా అందిస్తుండడంతో అన్నదాతలు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో రైతు రథం పేరుతో అడ్డగోలుగా రైతులను దోచుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది జిల్లాలో 147 ట్రాక్టర్లు, రెండు వరికోత యంత్రాలు, 1,180 ఇతర వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేశామన్నారు. ఇప్పటి వరకు యంత్రసేవా పథకం ద్వారా రూ.125.48 కోట్ల సబ్సిడీని రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం
– రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ధాన్యం ధరలు బాగుండడంతో రైతులు పంటను కల్లాల్లోనే విక్రయించుకుంటున్నారని తెలిపారు.



రైతులకు అందజేసిన ట్రాక్టర్‌ను నడుపుతున్న మంత్రి కాకాణి, చిత్రంలో ఎంపీ వేమిరెడ్డి

రైతుభరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ
– కలెక్టర్ ఎం.హరినారాయణన్

ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతుభరోసా పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడంతో చాలా సంతోషంగా ఉన్నారని కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా అర్హత కలిగిన రైతులకు ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు, ఇతర యంత్ర పరికరాలను పంపిణీ చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం యంత్రసేవా పథకం ద్వారా రైతు గ్రూపులకు జమ చేసిన రూ.6.57 కోట్ల సబ్సిడీ నమూనా చెక్‌ను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరిచలపతి, జిల్లా వ్యవసాయశాఖాధికారి సుధాకర్‌రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, సర్పంచ్ రాములమ్మ పాల్గొన్నారు.

5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

నెల్లూరు(టౌన్): ఇంటర్ అడ్వాన్స్‌డ్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఈ నెల 5వ తదీ నుంచి జరగనున్నట్లు ఆర్ఐఓ వరప్రసాద్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విద్యార్థులకు డీకే కళాశాల, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు డీకే, కేఏసీ కళాశాల, కావలిలోని జవహర్ భారతి, ఆత్మకూరు, నాయుడుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, దుత్తలూరులోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్స్ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు జరుగుతాయని తెలిపారు.

రైలు దుర్ఘటనపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు

నెల్లూరు(దర్గామిట్ట): కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనలో బాధితుల కోసం కలెక్టర్ ఎం.హరినారాయణన్ టోల్ ఫ్రీ నంబరు 0861 2331261 ఏర్పాటు చేశారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, హౌరా, గూడ్సు రైళ్ల ఢీకొన్న ఘటనలో జిల్లాలో ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. గూడూరులో దిలీప్‌కుమార్, నెల్లూరులో పన్నా, దులాల్‌బీ ఆ రైలులో ఎక్కినట్లు గుర్తించామని కలెక్టర్ తెలిపారు. వారి ఆచూకీ ఇంకా లభ్యం కావాల్సి ఉందని, సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు వారి సమాచారం సేకరించాలని ఆదేశించారు.

కాలువలో పడి ఇద్దరు బాలికల మృతి

• చింతలపాళెంలో విషాదం
• గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు



లతీష



అక్షిత



రోదిస్తున్న బాధిత కుటుంబసభ్యులు

వెంకటాచలం: బట్టలు ఉతుక్కునేందుకు సాగునీటి కాలువ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి పడి ఇద్దరు బాలికలు మృతిచెందిన ఘటన వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీ చింతలపాళెంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు.. చింతలపాళెం గ్రామానికి చెందిన కడివేటి పెంచలరత్నం కుమార్తె లతీష(13) కసుమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసింది. అలాగే శేషం అంకయ్య కుమార్తె అక్షిత(11) నెల్లూరు నగరం పాదలకూరు రోడ్డులోని గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవులకు చింతలపాళేనికి వచ్చింది. శనివారం ఉదయం లతీషతోపాటు అక్షిత, ఆమె అక్క అనిత ముగ్గురూ కలిసి బట్టలు ఉతుక్కునేందుకు గ్రామానికి సమీపంలో ఉన్న సాగునీటి కాలువ వద్దకు వెళ్లారు. లతీష, అక్షిత బట్టలు ఉన్న బక్కెట్లతో కాలువ నీటి అంచుకు వెళ్లారు. ఇద్దరూ ఒక్కసారిగా జారి కాలువలో పడిపోయారు. కాలువలో 6 అడుగులకుపైగా లోతు నీరు ప్రవహిస్తుండగా ఇద్దరూ పెద్దగా కేకలు వేయగా కాలువ గట్టుపై ఉన్న అనిత పరిగెత్తుకుంటూ వెళ్లి గ్రామస్తులకు చెప్పింది. వారు పరుగున వచ్చి నీటిలో మునిగిపోయిన బాలికలను గుర్తించి బయటకు తీసుకువచ్చారు. అంబులెన్స్‌లో వెంకటాచలంలోని క్లస్టర్ ఆరోగ్య కేంద్రానికి తరలించి పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

చింతలపాళెంలో విషాదం

లతీష, అక్షిత మృతితో చింతలపాళెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వెంకటరత్నానికి కుమార్తె లతీషతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పనిలో తల్లి భవానీకి లతీష ఎంతో సాయపడేది. బట్టలు ఉతుక్కుని వస్తానని చెప్పి వెళ్లిన కుమార్తె ఇక లేదని తెలియడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. శేషం అంకయ్యకు ముగ్గురు కుమార్తెలు కాగా నెల్లూరు నగరంలోని పాదలకూరురోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో చదివిస్తున్నాడు. మరో పది రోజులు గడిస్తే ముగ్గురు కుమార్తెలు చదువుల కోసం నెల్లూరుకు వెళ్లేవారని, ఇంతలోనే తన రెండో కుమార్తెను మృత్యువు కాలువ రూపంలో కబళించిందని అంకయ్య బోరున విలపించాడు. మృతిచెందిన ఇద్దరు బాలికల నివాసాలు పక్కపక్కనే కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలికల మృతదేహాలకు వెంకటాచలంలోని క్లస్టర్ ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతిచెందిన బాలికల కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు.

అనుమానాస్పద మృతిపై విచారణ

ఉదయగిరి: ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామానికి చెందిన ఉప్పు శ్రీను(35) అనుమానాస్పదంగా మృతిచెందిన నేపథ్యంలో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఒక లేఖ దొరకడంతో శ్రీనుది సహజ మరణం కాదని భావించి విచారణ చేస్తుండగా గుప్తనిధుల కోసం వచ్చిన ముఠాలో ఇతను చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చారు. శనివారం ప్రకాశం జిల్లా పోలీసులు ఉదయగిరికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పుదుచ్చేరికి వీకెండ్ సర్వీస్

నెల్లూరు సిటీ : ఈనెల 10వ తేదీ నుంచి ప్రతి శనివారం రాత్రి 10 గంటలకు 'పుదుచ్చేరి వీకెండ్ సర్వీసు' పేరుతో బస్సులను ప్రారంభిస్తున్నట్లు నెల్లూరు-2 డిపో మేనేజర్ శివకేశవ్ యాదవ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు పుదుచ్చేరి చేరుతుందని, తిరిగి అదే సర్వీసు ఆదివారం రాత్రి 9 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 5 గంటలకు నెల్లూరుకు చేరుతుందని పేర్కొన్నారు. అప్ అండ్ డౌన్‌కు కలిపి రూ.1,530 చార్జీ ఉంటుందన్నారు.

గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళిక

• స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయం
• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



వైఎస్సార్ ఆసరా పథకం పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పొనుగోడు, తాతిరెడ్డిపల్లి, రాజవోలు గ్రామాల్లో ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. రోడ్లు, డ్రైనేజీలు, భూములు లేని పేద వారికి భూములు తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేలా, సిమెంట్ రోడ్లు వేసేలా చర్యలుసమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని రైతులు కలిసి చుక్కల భూముల సమస్యలను పరిష్కరించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పొనుగోడులో ఏడుగురు రైతులకు సుమారు 20 ఎకరాల్లో చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కావడంతో వారికి క్లియరెన్స్ సర్టిఫికెట్లను అందజేశారు.

ఆసరా పత్రాల అందజేత

పొనుగోడులో 21 గ్రూపులకు రూ.24 లక్షల వైఎస్సార్ ఆసరా 3వ విడత పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఏఎస్‌పేట మండలంలో 539 గ్రూపులకు రూ.1.14 కోట్లు ఆసరా పథకం కింద మహిళలకు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

గిరిజన వృద్ధుడికి ఆర్థిక సహాయం

పొనుగోడు ఎస్టీకాలనీలో యాకసిరి మాలకొండయ్య అనే వృద్ధుడు తన ముగ్గురు కుమారులు ప్రమాదంలో చనిపోయారని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సొంత నిధులు రూ.15 వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.

హౌరాకు నెల్లూరు నుంచి ముగ్గురు

• ముగ్గురూ సురక్షితం

నెల్లూరు(క్రైమ్): పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన మాముని ముర్ము, బికాస్ ముర్ము, కృష్ణ బిశ్వాస్ వివిధ పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. వారు ఈ నెల ఒకటో తేదీన 12864 ఎస్ఎంవీబీటు హౌరా ఎక్స్‌ప్రెస్ రైలులో హౌరాకు బయలుదేరారు. ఒడిశా రాష్ట్రం బాలేశ్వర్ జిల్లాలో రైలు ప్రమాదం జరిగిన విషయం విదితమే. అయితే హౌరా ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు నుంచి ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా ఉన్నట్లు రైల్వే పోలీసు అధికారులు తెలిపారు. సుబజిత్ మొహతా అనే వ్యక్తి హౌరాకు టిక్కెట్ బుక్ చేసుకున్నారు. అయితే వెయింటింగ్ లిస్ట్ ఉండడంతో అతను ప్రయాణాన్ని విరమించుకున్నారు.

SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT COOPERATIVE CENTRAL BANK ., NELLORE
BALANCE SHEET AS ON 31-03-2023

(In Rs.)

LIABILITIES	As On 31/03/2023	As On 31/03/2022	ASSETS	As On 31/03/2023	As On 31/03/2022
Capital	1630094147.00	1481952824.00	Cash on Hand	154941181.00	134080723.00
Reserves & Surplus	1713279322.01	1549120641.51	Balances with Banks	128561504.42	92395972.90
Deposits	4804617841.86	3965823288.17	Investments	3653720378.21	2901110271.76
Borrowings	10122119307.93	7815710002.93	Advances	13363609132.28	10890538879.74
Other Liabilities & Provisions	716596959.75	434159767.22	Fixed Assets	1140697508.81	1116748529.50
			Other Assets	544977873.83	111892146.93
TOTAL	18986707578.55	15246766523.83	TOTAL	18986707578.55	15246766523.83
Contingent Liabilities	21430555.62	1366982.62			

PROFIT AND LOSS ACCOUNT

INCOME	2022-23	2021-22	EXPENDITURE	2022-23	2021-22
Interest earned	1389779907.94	1038322399.09	Interest expended	845865936.11	678612597.02
Other Income	27621565.97	18170228.55	Operating expenses	223416833.15	170095469.67
			Loss Provisions and contingencies	133976687.89	21589001.55
TOTAL	1417401473.91	1056492627.64	TOTAL	1203259457.15	870297068.24
			PROFIT BEFORE TAX	214142016.76	186195559.40
			Income Tax paid	49570950.00	53332080.00
			NET PROFIT	164571066.76	132863479.40

THE SPSR NELLORE DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., NELLORE
NOTES TO ACCOUNTS FOR THE YEAR 2022-23

(As per guidelines issued by Reserve Bank of India in letter No. RBI/DOR/2021-22/83, DOR.ACC.REC.No.45/21.04.018/2021-22 dated August 30, 2021)

1. Regulatory Capital

a) Composition of Regulatory Capital

(Amount in ₹ crore)

Sr. No.	Particulars	Current Year	Previous Year
i)	Common Equity Tier 1 capital (CET 1)* / Paid up share capital and reserves* (net of deductions, if any)	197.64	168.56
ii)	Other Tier 1 capital@	0.00	0.00
iii)	Tier 1 capital (i + ii)	197.64	168.56
iv)	Tier 2 capital	43.31	43.34
v)	Total capital (Tier 1+Tier 2)	240.94	211.90
vi)	Total Risk Weighted Assets (RWAs)	1521.01	1230.33
vii)	Paid-up share capital and reserves as percentage of RWAs@	12.99	13.70
viii)	Tier 1 Ratio (Tier 1 capital as a percentage of RWAs)	12.99	13.70
ix)	Tier 2 Ratio (Tier 2 capital as a percentage of RWAs)	2.85	3.52
x)	Capital to Risk Weighted Assets Ratio (CRAR) (Total Capital as a percentage of RWAs)	15.83	17.22

b) Draw down from Reserves

The Bank had withdrawn the following reserves during the current year 2022-23.

S.No	Particulars of Reserves withdrawn	Amount withdrawn
1	Revaluation of Reserves	0.08
2	Dividend Equilisation Fund	1.99
3	Common Good Fund	0.02
4	Education Fund	0.01
5	Technology Adoption Fund	2.00

3. Investments

a) Composition of Investment Portfolio

	Investment in Current Year						Investment in Previous Year					
	Government Securities	Other Approved Securities	Shares	Bonds of PSUs	Others	Total Investments	Government Securities	Other Appoved Securities	Shares	Bonds of PSUs	Others	Total Investments
Permanent	81.30	0	0	0	284.07	365.37	72.97				217.14	290.11
Total Investmemts	81.30				284.07	365.37	72.97				217.14	290.11

on-SLR investment portfolio

i) Non-performing non-SLR investments -NIL-

ii) Issuer composition of non-SLR investments -NIL-

e) Repo transactions (in face value terms) -NIL-

4. Asset quality

a) Classification of advances and provisions held (In Crores)

	Standard	Non – Performing				Total
	Total Standard Advances	Sub - Standard	Doubtful	Loss	Total Non-Performing Advances	
Gross Standard Advances and NPAs						
Opening Balance	1049.40	17.08	14.72	7.84	39.65	1089.05
Add: Additions during the year	253.14			1.90		
Less: Reductions during the year*	0.00	4.95	2.79	0.00	5.83	0.00
Closing balance	1302.54	12.13	11.92	9.75	33.81	1336.36
Provisions (excluding Floating Provisions)						
Opening balance of provisions held						21.53
Add: Fresh provisions made during the year						1.03
Less: Excess provision reversed/ Write-off loans						0.00
Closing balance of provisions held						22.56
Net NPAs18						
Opening Balance						18.12
Add: Fresh additions during the year						0.00
Less: Reductions during the year						6.87
Closing Balance						11.25

Ratios 20 (in per cent)	Current Year	Previous Year
Gross NPA to Gross Advances	2.53	3.64
Net NPA to Net Advances	0.86	1.70
Provision coverage ratio	66.73	54.30

Note: The Bank had not withdrawn surplus NPA provision during the current year 2022-23.

e) Divergence in asset classification and provisioning

Sr.	Particulars	Amount As on 31/03/2022	Amount As on 31/03/2023
1.	Gross NPAs as on March 31, 2022 as reported by the bank	39.65	33.81
2.	Gross NPAs as on March 31, 2022 as assessed by Reserve Bank of India/NABARD	-	
3.	Divergence in Gross NPAs (2-1)	-	
4.	Net NPAs as on March 31, 2022 as reported by the bank	18.12	11.25
5.	Net NPAs as on March 31, 2022 as assessed by Reserve Bank of India/NABARD	-	
6.	Divergence in Net NPAs (5-4)	-	
7.	Provisions for NPAs as on March 31, 2022 as reported by the bank	21.53	22.56
8.	Provisions for NPAs as on March 31, 2022 as assessed by Reserve Bank of India/NABARD	-	
9.	Divergence in provisioning (8-7)	-	
10	Reported Profit before Provisions and Contingencies for the year ended March 31, 2022	-	
11.	Reported Net Profit after Tax (PAT) for the year ended March 31, 2022	-	
12.	Adjusted (notional) Net Profit after Tax (PAT) for the year ended March 31, 2022 after considering the divergence in provisioning	-	

f) Disclosure of transfer of loan exposures[30]

The Bank had not transferred/acquired loans through assignment/novation and loan participation.

h) Disclosure under Resolution Framework for COVID-19- related Stress

Nil

7. Derivatives

The Bank had not entered into any transactions in derivatives in the current and previous years.

10. Transfers to Depositor Education and Awareness Fund (DEA Fund) (In Crores)

Sr. No.	Particulars	Current Year	Previous Year
i)	Opening balance of amounts transferred to DEA Fund	0.136	0.136
ii)	Add: Amounts transferred to DEA Fund during the year	0.007	
iii)	Less: Amounts reimbursed by DEA Fund towards claims		
iv)	Closing balance of amounts transferred to DEA Fund	0.143	0.136

12. Disclosure of penalties imposed by the Reserve Bank of India. No Penalties imposed by RBI .

14. Other Disclosures

a) Business ratios

Particular	Current Year	Previous Year
i) Interest Income as a percentage to Working Funds 41	7.32	6.81
ii) Non-interest income as a percentage to Working Funds 35	0.15	0.13
iii) Cost of Deposits	6.41	8.28
iv) Net Interest Margin 42	1.77	1.35

Particulars	Current Year	Previous Year
v) Operating Profit as a percentage to Working Funds35	1.19	1.31
vi) Return on Assets43	0.92	0.93
vii) Business (deposits plus advances) per employee 44 (in ₹ crore)	9.87	10.69
viii) Profit per employee (in ₹ crore)	0.12	0.13

b) Bancassurance business

No Insurance business.

c) Marketing and distribution

The Bank had not earned any income under marketing and distribution business.

d) Disclosures regarding Priority Sector Lending Certificates (PSLCs)

The Bank had not sold or purchased any PSLCs during the current year.

g) Payment of DICGC Insurance Premium

Sr. No.	Particulars	Current Year	Previous Year
i)	Payment of DICGC Insurance Premium	0.51	0.42
ii)	Arrears in payment of DICGC premium	-	-

h) Disclosure of facilities granted to directors and their relatives

The Bank had sanctioned direct loans to Bank's Directors and their relatives as detailed here under.

(In Crores)

S.No	Name of the Director	Purpose of direct loan (SAO/STO/LT/Other loans)	Date of sanction	Amount	Outstanding amount sanctioned	NPA Status as on 31.03.2023
1	Ch.Tirumala Rani	STO	04/10/2022	0.15	0.15	Standard

Ramesh Babu & Co — Charted Accountant
C. Sankara Babu — Chief Executive Officer
D.Ramanaiah — Director
Sk.K. Ali — Director
Kamireddy Satya Narayana Reddy — Chairman

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

ప్రారంభోత్సవ ఆఫర్



సొంత ఇంటి కలలను నిజం చేసుకోండి

కేవలం రూ 50 లక్షలకే ఇండిపెండెంట్ ఇల్లు

22 అం॥ల స్థలంలో 18 1/2 అం॥ల 2BHK ఇల్లు

- 25000 చ.అ. విస్తీర్ణం కలిగిన అంతర్జాతీయ ప్రమాణాలతో క్లబ్ హౌస్ (ఫ్రీ మెంబర్ షిప్)
- 40 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో
- బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు

BR Empire City — Beautiful Living

Promoted by BIJJIVEMULA INFRA DEVELOPERS

CELL: 9550987777

AUTO MOBILES

■కావలెను: మంచి కండీషన్‌లో ఉన్న TATA 407 వ్యానులు కావలెను. 2012-2013-2014-2015మోడల్స్ కలిగి నాలుగు చక్రాల తొట్టివ్యాన్ లేదా గూడు వ్యాన్ అయినను స్వంత వాడకమునకు కావలెను. అమ్మకము చేయదలచిన వారు వెంటనే సంప్రదించండి. ✆ 94402 66029 [O-786078]

VEHICLE FOR SALE

■క్రొత్త ట్రాక్టర్ అమ్మకము : మహేంద్ర ట్రాక్టర్ 475XP, Plus సెప్టెంబర్ 2022 ఫుల్‌ఫోర్సు ట్రాలీతో పాటు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : సెల్ : 83330 73774. [NA-10581]

EDUCATION

DIRECT FINAL YEAR

■**Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4338]

REAL ESTATE

■7.50 లక్షల నుండి 12.50 లక్షల వరకు నుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 99630 01803. [N-1189481]

■శ్రీనివాస కన్సల్టెన్సీ : వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మి, మహవీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య. ద్వారకామయిలలోప్లాట్లు కొనబడును. 90004 34754. [NA-22169]

■సుబేదారుపేట ABM కాంపౌండ్ నందు 40 అం॥స్థలం రేటుకే ఇల్లు అమ్మబడును. నెల్లూరు టౌన్‌లో Rentకి వచ్చు షాపులు సేల్‌కు కలవు. వివరాలకు సంప్రదించండి: 93464 68298. [NA-22168]

■ఇండ్లు, ప్లాట్లు, మెయిన్‌రోడ్డుకు స్థలాలు కొనదలచిన/ అమ్మదలచిన అయ్యప్పగుడి నుండి ఆత్మకూరు బస్టాండు వరకు. బాలాజీ రియల్ ఎస్టేట్.CPMసెంటర్,నెల్లూరు. 94410 37366. [NA-11457]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాళెం, కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు పరిసర ప్రాంతాలలోని అన్ని లేఅవుట్ల నందు ప్లాట్‌లు కొనబడును. సెల్: 98494 89529. [NA-5565]

■నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-22055]

FLAT FOR SALE

■**3BHK, 1547sq.ft, 5thFloor, Brindavan Apartment, 1st Line, Iskcon city, Nellore Cost: 45,00,000/- PH : 9493122356** [H-780866]

■**Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move, Loan facility. Owner 8142961601** [WB-9987]

■RTC వెనుక, అరవిందనగర్‌లో Spring Nest అపార్ట్‌మెంట్‌లో 3 Bed Room Flats (1650 sft) గల అన్ని వసతులతో అమ్మకానికి కలవు. సెల్: 90250 85283, 96770 10777. [NA-11268]

■23 లక్షలకే నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులో 10వేలు రెంట్, లోను వసతి కలిగిన 2 BHK ఫ్లాట్ అమ్మబడును. నో మీడియేటర్స్. వివరాలకు సంప్రదించండి : 79954 34866. [NA-22161]

■లెక్చరర్స్ కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న Aura Pride అపార్ట్‌మెంట్ నందు 2 BHK & 3 BHK Flats కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 98855 00474. [N-1189480]

■నెల్లూరు, కొండాయపాళెం గేట్, రవీంద్రనగర్ 4వ వీధిలో చాముండేశ్వరి ప్యారడైజ్ ఫ్లాట్ నెం.508 లో 3 బెడ్‌రూమ్ (1560Sqft) ఫుల్ ఫర్నిష్డ్ అమ్మకం. సెల్: 91821 56962. [NA-2468]

FOR SALE

■**Property For Sale In Veday palem near More Super market, Savitri Nagar, 33 1/4 Ankanams with construction. Please call 8121255581** [WB-8373]

■మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న డైరీ ఫామ్ మరియు ఎకరం పొలం అమ్మబడును. నెల్లూరు రూరల్, దొంతాలి. వివరాలకు సంప్రదించండి. 96766 63988, 95027 09099. [NA-5614]

■ కమర్షియల్ ప్రాపర్టీ: 26 అంకణాలు అమ్మకానికి కలదు. ట్రంక్ రోడ్, మయూరి హోటల్ ఎదురుగా, నెల్లూరు. సంప్ర: 8125036065. [C-785765]

HOUSE FOR SALE

■ముత్తుకూరు, ఫిషరీస్ కాలేజ్, ICIC బ్యాంకు వెనుక వైపు 35 అం॥ స్థలంలో 50 అం॥ కట్టుబడి (2 ఫ్లోర్స్) అమ్మబడును. వివరాలకు సంప్ర: 86881 96966, 62817 61842. [NA-2483]

■నెల్లూరు రంగనాయకులపేట గరుడ అపార్ట్‌మెంట్ ప్రక్క వీధిలో 15 అం॥ స్థలంలో 18 అం॥ కట్టుబడి గల ఇల్లు అమ్మబడును. సంప్ర: 96037 08640, 94929 80299. [NA-2489]

■నెల్లూరు, హరనాథపురం, శ్రీ కృష్ణా అవెన్యూ లేఅవుట్‌లో DTCP అప్రూవ్ 33 అం॥ల స్థలంలో 1900 Sqft బిల్డింగ్‌లో 4 బెడ్‌రూం అన్ని వసతులతో అమ్మబడును. సెల్: 94456 20572. [NA-10552]

■నెల్లూరు, పొదలకూరు రోడ్డు నేతాజీనగర్ 8వ క్రాస్‌రోడ్‌లో 62 అంకణాల స్థలంలో 45 వేలు బాడుగ వచ్చు 6 ఇండ్లు, స్థలముతో సహా అమ్మకమునకు కలవు. సంప్ర: 9885112416 [G-7008]

PLOT FOR SALE

■ **Plot for ale Magunta Enclave** (Balaji Steel) 50 Ank West Face. 45/80 60 feet Road. Cell : 70970 96666 [NA-22167]

■హరనాథపురం దగ్గర అగ్రికల్చర్ ఆఫీసు ప్రక్కన శ్రీ లక్ష్మీ సాయి అవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 30 అం॥, 25 అం॥, 15 అం॥ ప్లాట్లు అమ్మబడును. 63028 44319, 98497 99042. [NA-22162]

■నెల్లూరు క్లబ్ (పొదలకూరు రోడ్డు) వెనుకవైపు ప్రశాంతి లేఅవుట్‌లో 66 అం॥ల ప్లాట్లు-3 మొత్తంగా/ విడివిడిగా కానీ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 99638 66099. [NA-22057]

■నెల్లూరు నుండి కేవలం 11 కి.మీ. దూరంలో TP గూడూరులో NUDA అప్రూవల్ లేఅవుట్‌లో అతి తక్కువ ధరకే 30 అం॥ల ప్లాట్లు అమ్మబడును. Best ఇన్వెస్ట్‌మెంట్‌కు అనుకూలం.9963866099. [NA-22060]

■వేదాయపాళెం శ్రీనివాసులురెడ్డి బొమ్మ దగ్గర తూర్పు ఫేసింగ్ 48 అంకణముల ప్లాటు అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 89776 66665. [NA-22177]

■నెల్లూరు పడారుపల్లి సమీపంలో శేషాద్రినగర్ లేఅవుట్‌లో తూర్పు 50 అంకణముల ప్లాటు అమ్మబడును. వివరాలకు సంప్ర: 83414 84989. [N-1231426]

■మనుబోలు (మం), బండేపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యలో గ్రామం మొదట్లో వెంటనే ఇల్లు కట్టుకొని నివసించుటకు యోగ్యమైన 16 1/2 అం॥ల తూర్పు ఫేసింగ్ ప్లాట్లు కలవు. 93464 68143. [NA-95]

■గేటెడ్ కమ్యూనిటీ NUDA అప్రూవ్డ్ ప్లాట్లు 60 మరియు 40 అడుగుల రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, క్లబ్ హౌస్ మరియు బ్యాంకు లోన్ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. 92464 61699. [NA-100]

■పోతిరెడ్డిపాళెం వారధి సెంటర్ సమీపంలో NUDA లేఅవుట్ నందు 25 అం॥ల ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99088 79397. [NA-22073]

■నెల్లూరు సిటీ, జగదీష్‌నగర్‌లోని శివాలయం దగ్గర తూర్పు ఫేసింగ్ గల ఖాళీ స్థలం ప్లాటు అమ్మబడును. నో మీడియేటర్స్. వివరాలకు సంప్రదించండి. సెల్: 83283 80032. [NA-1831]

■బుచ్చి దగ్గర బాంబే మెయిన్ రోడ్డులో భవిష్య నిధి లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ కలిగిన 36 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్రదించండి. 99088 79397. [NA-22074]

■నెల్లూరు టౌన్‌కి అతి దగ్గరగా ధనలక్ష్మీపురం నారాయణ కాలేజీ దగ్గరగా NUDA అప్రూవ్ కల్గిన ఓపెన్‌ప్లాట్స్‌తక్కువధరకే స్పాట్‌రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోను సౌకర్యం. 76619 63007, 91214 59131. [NA-22160]

■నెల్లూరుసిటీ, బుజబుజ నెల్లూరు రావూస్ దగ్గర ప్రశాంతి మరియు స్వర్ణగిరి లేఅవుట్ లలో ప్లాట్లు అమ్మబడును. MNR Lands. వివరాలకు సంప్రదించండి. 83098 85522. [NA-5150]

■నెల్లూరు ఇస్కాన్ సిటీ మెయిన్ రోడ్‌కు 23అం॥ (తూర్పుఫేస్) కమర్షియల్ ప్లాట్ అమ్మకం. కనుపర్తిపాడు RKలేఅవుట్ (DTP) 33 1/3 అం॥ ప్లాటు అమ్మబడును. 76878 77999. [NA-2487]

■నెల్లూరు, తల్పగిరి కాలనీ నందు సిమెంటు రోడ్డుకు 4వ బిట్టు పడమర ఫేసింగ్ 33.331 అంకణములు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 90322 46963. [NA-10582]

■నెల్లూరు నగరవనము (పొదలకూరు రోడ్డు) నకు 3కి.మీ.లు, చిన్మయ - రామచంద్ర మిషన్ (మన్నవరపాడు)లకు దగ్గరలో అన్ని సౌకర్యాలు గల ఫామ్ ల్యాండ్ (అంకణము 22 వేలు - చ.గ. 2750/-) అమ్మబడును. సంప్ర: 93928 20830. [NA-103]

■నెల్లూరు వావిలేటి పాడు దగ్గర సత్యం జి చిల్డ్రన్ పార్క్ ఫంక్షన్ హాల్‌కు తూర్పున ఉన్న Maple Town Layout నందు 40'x70', 38అంకణముల 3 ఉత్తరముఖం గల ప్లాట్లు అమ్మబడును. 9948171811. [T-9464]

RENT / SALE

■నెల్లూరు మాగుంట లేఅవుట్ Vowel స్కూలు, విశ్వసాయి కాలేజి ప్రక్కన అన్ని వసతులు గల 2 బెడ్‌రూమ్ ప్లాటు (నార్త్,ఈస్ట్) బాడుగ / అమ్మకం. సెల్: 73960 95675. [NA-2490]

SHOP FOR SALE

■నెల్లూరు పెద్దబజార్ నందు 10 అంకణముల షాపు అమ్మబడును. పాత 1 టౌన్ పోలీసు స్టేషన్ ఎదురులైన్. వివరాలకు సంప్రదించండి. సెల్: 88387 10428, 98842 01958. [NA-5166]

TO-LET

■ట్రంకు రోడ్డు దగ్గర 15 అం॥ స్థలంలో 1st, 2nd Floor మదత మంచాలకు లాడ్జికి అనుకూలమైన బిల్డింగ్ కలదు. మరియు క్రింద Floor షాపులకు కలదు. సెల్: 92927 04171. [N-1231418]

■దర్గామిట్ట యం.జి.మాల్ దగ్గర ఒక్కొక్క రూమ్ 600Sft గల 2 రూమ్స్ మొత్తంగాని, విడివిడిగాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు కలదు. పార్కింగ్ కలదు. సంప్రదించండి.81065 84618. [NA-22166]

■నెల్లూరు, ట్రంకురోడ్డు, శ్రీ కామాక్షి కాంప్లెక్స్, 2వ ఫ్లోర్, 805 చ॥అ॥ల గోడౌన్లు ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. అటాచ్డ్ బాత్‌రూమ్ వసతి కలదు. సంప్రదించండి :96665 36778. [NA-11461]

DOCUMENT MISSING

జడ రమాదేవి W/o జడ మధుసూదన్, వయస్సు : 54 సం॥లు. H.No.27-4-415-19 శ్రీనివాస నిలయం, లక్ష్మీనగర్, బాలాజీనగర్, నెల్లూరు, SPSR నెల్లూరు జిల్లా. విన్నపం ఏమనగా జెరాక్స్ నిమిత్తం, స్టోన్‌హౌస్‌పేటకు వెళ్లినప్పుడు 08.06.2011న రిజిస్టర్ కాబడిన "పవర్ ఆఫ్ అటార్నీ" ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.

■నెల్లూరు, పడారుపల్లి 23వ డివిజన్‌లోని VB Reddyకాంప్లెక్స్ బ్యాంకులు, సూపర్‌మార్కెట్, బట్టల షాపు, మెడికల్ షాపు, ఎలక్ట్రికల్ షాపు, కొరియర్ ఆఫీసులకు, గోడౌన్ లకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 94411 47366. [NA-5630]

■లేక్‌వ్యూ కాలనీ, పొదలకూరు రోడ్డు నందు 3 బెడ్‌రూమ్‌లు, కార్ పార్కింగ్ అత్యాధునిక వసతులతో అందమైన గార్డెన్ కలిగిన గ్రౌండ్ ఫ్లోరు, 1st ఫ్లోర్ ఇల్లు అద్దెకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 91820 44651, 80088 76950. [NA-22136]

SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5167]

■ఆంధ్రామీల్స్,కర్రీస్, టిఫిన్ మాస్టర్లు, అసిస్టెంట్లు, ఇండ్లలో, హాస్టళ్లలో వంటకు ఆడవాళ్ళు లేక భార్యాభర్తలు చెన్నై, హైదరాబాద్, బెంగుళూరుకు. జీతం: 15-30వేలు. రాజేంద్ర: 81213 32070. [NA-10590]

■మా వద్ద అన్ని రకాల కారులకు పెయింటింగ్, టింకరింగ్, పాలిష్, ఇంటీరియర్ వర్క్స్ చేయబడును. యస్.యస్.మల్టీ కార్స్, వేదాయ పాళెం. మునికుమార్: 95027 63634, 95506 66605. [NA-22114]

■శక్తి డ్రైక్లీనర్స్ & ల్యాండ్రి సర్వీసెస్ - రైతు బజార్ కాంప్లెక్స్,ఫతేఖాన్‌పేట,నెల్లూరు. శారీస్-డ్రైవాష్, రోల్‌పాలిష్, కర్టెన్లు, బ్లేజర్స్, షార్వాణి డ్రస్సులు, వాషింగ్‌క్లాత్స్.ఐరన్.(ఫ్రీడెలివరి). 99082 66532. [NA-5661]

AGRI BUSINESS

■ముత్యాల పెంపకం, స్పైరులీనా పెంపకంపై గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ ✆ 93468 61639 [B-1165749]

BUSINESS OFFER

■స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టుకొని నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అద్భుతమైన అవకాశం. Experts చేత Trading Support ఇవ్వబడును. ఫోన్: 7013168624 [H-796793]

KENNELS

■జెర్మన్ షెపర్డ్ జాతికి చెందిన కుక్కపిల్లలు అమ్మబడును. కుక్కపిల్లల వయస్సు : 40 రోజులు. వివరములకు సంప్రదించండి. సెల్ : 83330 73774, 94939 49385. [NA-10580]

MARRIAGE SERVICES

■రెడ్డివివాహాలను మంచినర్వీస్‌తో సకాలంలో మీకు తగిన మ్యాచ్‌ని శ్రద్ధతో సెట్‌చేసే మీఆత్మీయ నేస్తం రెడ్డి మ్యారేజెస్. 1st, 2nd, ఆలస్య వివాహ మ్యాచెస్ .రిజిస్ట్రేషన్ కోసం వాట్సాప్ : 6304826162. [NA-10800]

TAILORING

■మీకు టైలరింగ్ వచ్చా.. మీ ఇంటి వద్దే... మిషన్ కలిగివుంటే నెలకు 9-16వేలవరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్ డ్రస్సులు కుట్టవలెను. హోల్‌సేల్‌గా అమ్ముకోవచ్చు. 94406 40514. [NA-11454]

WANTED

■**English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in TOP 500 Edu. Inst. Cont.: Ph : 9248481331** [HA-14648]

■**Wanted All Subjects Teachers For a** Reputed E.M. School at Vedayapalem, Nellore - 04. Contact : 88973 57015. [NA-5651]

■**Ratnam School, Kovur Recruitment** of Teachers Primary Science, Social, English, Pre-Primary, One Teacher High School, English. Ph: 7702000070, 7702333365. [C-785775]

■**Ratnam E.M.Schools Nellore Wanted** Teachers Having good communication Skills to Teach English, Maths, Social and Telugu for 6th & 7th Classes. 77020 00054. [N-1189703]

■**Wanted Tachers for Physical Science,** Hindi, English, Biology and P.E.T in Higher Sections. SAGE High School, Kakupalli. Cell : 91105 72349, 93924 31909. [N-785253]

■**Wanted Teachers to Teach Hindi, 10th** Class (Part Time) Primary Classess all Subjects. Cont : Vidya Vikas E.M. H.S., Neelagiri Sangam, Nellore-3. 94929 34271. [N-785336]

■**Required marketing person for** PND Industrial suppliers, safety equipments, industrial tools, machinary & consumables. Q: Deg. 1yr exp.99865 96369, 9701110242. [N-785254]

■**Wanted Teachers to Teach Primary** Classes and High School Physics and Social. send resume through whatsapp. Contact : 89855 83309. [NA-22171]

■**Wanted Principal and Incharges.** Conatact : Himalaya School, Nellore. Send resume through Whatsapp. Further details contact : 89855 83309. [NA-22170]

■**Wanted Lady Teachers to Teach for** pre primary and primary. English fluency compulsory. Further Details contact : 94947 88499, 98662 10771. [NA-22165]

■**Wanted Female Teachers to Teach** III-VI Class. Sub: English, Maths. Salary Negotiable. Cont:Kids Paradise EM School, Podalakur Road, Nellore. 91105 02560. [NA-2491]

■**Wanted Staff: Accountant (Female)-4** Wardens (Male&Female)-4, Drivers & Claners - 6, Security - 4. Further Details Contact : 63006 86382, 90303 18060. [NA-5640]

■**Wanted Teachers KG, Classes I-X** Hin, Eng, Sci, Phy, Computers & PET. Eng Fluency, Sal Negotiable. Sadhana School,NLR.81430 00001, 95334 70199. [NA-10572]

■**Wanted Teachers to Teach Hindi,** Subjects 6th to 10th Classes. Salary : 15000. Cont 84998 16075, 99664 51182. [NA-10592]

■**Wanted Tally Accountants (Experience** Candidates) Sri Durga Foods. Address : Navalak Garden's 3rd Mile, Nellore-2. Further Details Contact : 70137 87779. [NA-5169]

■**Wanted Lady Academic Incharge, Lady** TeachersforNursery-6th class (all subjects). Fluency in English. Sal: 8k - 20k. City EM HighSchool, Santhapet, NLR. 9440573074. [NA-22157]

■**Wanted For Teaching CBSE Syllabus** Primary Maths, Min 2 years experience, Spoken English is must. High School Xth Mathematics, Physics, Computers & Wardens / Ayas. Nalanda CBSE School, Gayatri Nagar, Kavali. Cont 99498 49758. [N-1189504]

■**Wanted experienced primary** teachers for all subjects, English & Maths teacher for high school. Principal & Lady computer teaching faculty with fluency in English to work in a school at vedaya palem. NLR-4. Contact 99638 26419. [NA-5659]

■**Wanted Teachers : Primary School-** English, Maths, Science & Computers. High School - Hindi, English, Maths & Biology. Kinder Garten Teachers, Residential PET, Residential Tutors & Wardens. Salary Negotiable. To work at VBR Residential School, Dhanlakshmi Puram, Nellore-3. Walk-in with Original Certificates. Contact : 81060 82922. [NA-111]

■TP గూడూరులోని NUDA లేఅవుట్ నందు ప్లాట్లను మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్, ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్. సెల్: 99638 33033. [NA-22059]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786392]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000/- వరకు సంపాదించే అవకాశం. వివరాలకై సంప్రదించండి. 63020 29437. [G-786388]

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544. [HA-11210]

■**Wanted Accountant :- Private Ltd** Companyలో పని చేయుటకు Tally, M.S. Officeలో అనుభవం కలిగిన Lady Accountant కావలెను. సంప్ర : 9502413444, 9248035777. [N-785252]

■BBR Oil Filling Station నెల్లూరు మూలపేట ఇరుకళమ్మ టెంపుల్ ఎదురుగా భారత్ పెట్రోల్ బంకులో యువతీ / యువకులు, పంప్ బాయ్స్, ఎయిర్ బాయ్స్ కావలెను. సెల్: 98669 06803. [N-1189419]

■నెల్లూరు నగరంలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో నుడా అప్రూవల్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్లు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 98491 48644. [N-1189314]

■నెల్లూరు సిటీ మద్రాసు బస్టాండు సమీపంలో గల సీనియర్ డాక్యుమెంట్ రైటర్ ఆఫీసు నందు పని చేయుటకు 35 సం॥ లోపల కలిగిన ఆఫీస్ బాయ్స్ కావలెను. 93917 16719. [NA-6919]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్సు: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. వివరాలకు సంప్ర: 88855 67277, 89850 48177. [NA-5658]

■నెల్లూరులోని దర్గామిట్ట నందు గల బారా షహీద్ దర్గా (రొట్టెలపండుగ దర్గా) ఎదురుగా హోటల్లో పని చేయుటకు క్యాషియర్, సూపర్‌వైజర్ కావలెను. 76749 20777, 80999 99050. [NA-5660]

■క్వాలిటీ మల్టీ బ్రాండ్ ఐస్‌క్రీమ్ పార్లర్ నందు పని చేయుటకు యువతీ/ యువకులు కావలెను. పార్ట్ టైమ్: 6వేలు, ఫుల్ టైమ్: 12 వేలు. వివరాలకు సంప్ర: 92999 99576. [NA-22175]

■విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు ఆయమ్మలు, నర్సులు (అనుభవం ఉన్నా / లేకున్నా), ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. వివరాలకు సంప్ర: 99485 45299. [NA-11462]

■సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఇంపోర్టెడ్ శానిటరీ వేర్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ చేయుటకు సేల్స్‌పర్సన్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 70824 49018. [NA-104]

■రిచ్ స్టైల్ జెంట్స్ & కిడ్స్ రెడీమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. మంచి జీతం కలదు. కోఆపరేటివ్ బ్యాంక్ కాంప్లెక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. 98488 63180. [NA-108]

■పెట్రోల్‌బంకులో పని చేయుటకు పంప్ బాయ్స్ పంప్ గర్ల్స్ కావలెను. సంప్ర : శ్రీ వెంకటలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, NH-5, ఉలవపాళ్ళ, దగదర్తి (మం), నెల్లూరు జిల్లా. సెల్ : 83670 79426. [NA-109]

■నెల్లూరు జిల్లాలో సెక్యూరిటీ గార్డులుగా పని చేయుటకు 10th చదివిన వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి : 77026 42657. [NA-5645]

■టీవీ యాడ్స్ మరియు డబ్బింగ్ కొరకు లేడీ బ్యాక్‌గ్రౌండ్ వాయిస్ (Male/Female) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Sal: 15K, Qlf: Any Degree. Contact: 91602 00300. [NA-10571]

■నెల్లూరులోని మా ఆఫీసులో పని చేయుటకు ఆఫీస్ బాయ్ మరియు చంద్రశేఖరపురంలో సెక్యూరిటీ గార్డులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 89850 11766. [NA-10593]

■స్కూలు వ్యాన్ నడుపుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. స్థానికులకు ప్రాధాన్యం. Contact: Kids Paradise EM School, Podalakur Road, Nellore. 91105 02560. [NA-2491]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో 24 గంటల డ్యూటీ / నైట్ డ్యూటీకి యువకులు, డే డ్యూటీకి యువతీ / యువకులు కావలెను. సెల్: 95501 89885. [NA-5654]

HOUSE FOR SALE

నెల్లూరు, 3వ మైలు, మెయిన్ రోడ్డుకు 2వ ప్లాట్ 16.75 అంకణముల స్థలంలో 14.5 అంకణముల కట్టుబడి కలిగిన ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును

95020 06881
92999 96633

■సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. జీతం: 12000/-. 45 సంవత్సరాల లోపు వయసు ఉండాలి. వివరాలకు సంప్రదించండి. సెల్: 72880 04466, 72880 08855. [NA-11459]

■రెడీమేడ్స్‌షాపునందు పని చేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్స్, క్యాషియర్స్, బిల్లింగ్ సెక్షన్‌కు లేడీస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, వాచ్‌మెన్ కావలెను. 93986 44232, 94922 21910 [NA-22052]

■కిడ్స్ రెడీమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-22053]

■సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడీమేడ్స్ షాపు నందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-22054]

■సప్లయర్స్, కిచెన్ స్టాఫ్, కటింగ్ మాస్టర్స్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. వివరాలకు సంప్ర: 95812 08206, 93979 45988, 95507 10248. [NA-5164]

■హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపు నందు పని చేయుటకు స్త్రీ / పురుష వర్కర్స్ కావలెను. జీతం: 9000/- + ఆటో చార్జీ + భోజనం ఫ్రీ. వివరాలకు సంప్రదించండి : 78010 34111. [NA-22155]

■ఒంగోలు మరియు కావలిలోని విజయ షుగర్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అసిస్టెంట్ డాక్టర్స్ (Exeperience/Freshers) కావలెను. సంప్ర॥ ✆ 88856 46777. [OA-885]

■ తిరుపతిలో ఇంట్లోనే ఉండి ఇంటిపని వంటపని చేయుటకు ఏ బాదర బందీలేని 45 సం. మగ/ఆడ పనిమనిషి కావలెను. సంప్ర: 8520091865, 9533952626. [T-1201407]

■బ్రిటీష్ కంపెనీలోకి ఫ్రీ వీసా సౌదికి క్లీనింగ్ హెల్పర్స్, మలేషియాకి డ్రైవర్స్, ఆఫీస్ బాయ్స్, ఆల్ కేటగిరికి (లేడీస్ & జెంట్స్ కావలెను. ✆ : 74160 28369, 63011 98369 [R-1199457]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221311]

■ప్రముఖ ms కంపెనీలో ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైం/ఫుల్‌టైం జాబ్ చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జెన్యూన్ జాబ్, మొబైల్ ఫ్రీ, అర్హత: 10th, జీతం: 18000/-. 9032944420 [G-7098]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995984445 [HA-231]

■ నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కార్ నడుపుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. వయస్సు: 20-30 సం॥లు. నెల్లూరు టౌన్‌లో ఉన్నవారికి ప్రాధాన్యత. Ph: 7075332799 [H-235]

■ హరేకృష్ణ హోమ్‌కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899 [HA-250]

■నెల్లూరు, హైదరాబాద్, బెంగుళూరులోని NUDA Approval Plots / Apartments & Villas మార్కెటింగ్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు, ఏజెంట్లు మరియు రిటైర్డ్ గవర్నమెంట్ ఉద్యోగులు వెంటనే కావలెను. జీతం : 25,000 + కమీషన్, బ్యాంకాక్ హాలిడే. సెల్:98858 44445. [NA-10583]

■నెల్లూరులోని ప్రముఖ 2 వీలర్ షోరూం నందు పని చేయుటకు సేల్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ అబ్బాయిలు కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ నాలెడ్జ్ ఆసక్తి గల వారు ఉదయం 10 నుండి 12 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు సర్టిఫికేట్స్, ఆధార్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు. ఎ.యం.రెడ్డి ఆటో ఏజెన్సీస్, శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా దర్గామిట్ట, నెల్లూరు [NA-2488]

■ప్రముఖ కంపెనీలో ఎర్రవందనం ఫామ్ ల్యాండ్స్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. మంచి కమీషన్, కార్ ఫండ్, హౌస్ ఫండ్, మంచి హోదా, ఇన్సెంటివ్స్ అలవెన్స్‌లు ఇవ్వబడును. మా ప్రాజెక్ట్ ప్రకాశం, నెల్లూరు జిల్లా దగ్గరలో. 8367587799 [G-94]

■డా॥ కిరణ్స్ స్మైల్ గ్రూప్ ఆఫ్ డెంటల్ హాస్పిటల్స్ ప్రై.లిమిటెడ్ నందు నెల్లూరులో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన మేల్ రిసెప్షనిస్ట్‌లు కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్ర॥ ✆ 9966833887 [G-105]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును.

ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.